
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం13 ఫిబ్రవరి 2023

బస్వాపురంలో ప్రజాగొస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువగిరి మండలం బస్వాపూర్ గ్రామంలో శక్తి కేంద్రాల ఇన్‌చార్జి మాటూరి అనిల్ గౌడ్ అధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు నల్లమాస శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు కడారి వెంకటేశం, ఉడుత చంటిబాబు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి బుగ్గ దేవేందర్, మండల ప్రధానకార్యదర్శి సాయిమోహన్, బీజేవైఎం జిల్లా నాయకులు బూరుగు మణికంఠ పాల్గొన్నారు.

అప్పుల కుప్పగా తెలంగాణ రాష్ట్రం

నవతెలంగాణ-ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్రం సాధించుకుని 9 ఏండ్లవుతున్నప్పటికీ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేసింది సీఎం కేసీఆర్ అని వైయస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు గట్టు రామచంద్రరావు, పిట్ట రాంరెడ్డి అన్నారు.ఆదివారం ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి గ్యార నరేష్ వారి నివాసంలో కలిసి ఆలేరులో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండలఅధ్యక్షుడు దండు మహేందర్,కొంపల్లి సందీప్,ముడుగుల రాజకుమార్,సీస సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-గుండాల



ఆరోగ్య తెలంగాణ కావాలంటే మనందరం గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించుకోవాలని టెస్కాబ్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని సుద్దాల గ్రామంలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ సీనియర్స్ విభాగంలో ఎస్ఆర్ యూత్ మాసాన్‌పల్లికి రూ.25 వేలు, షీల్డ్ ద్వితీయస్థానంలో సీతారాంపురం గ్రామానికి 15వేల రూపాయలు, షీల్డ్ జూనియర్స్ విభాగంలో ప్రథమ,ద్వితీయ స్థానంలో జెడ్పీహెచ్ఎస్ గూడూరు,జెడ్పీహెచ్ఎస్ సీతారాంపురం కబడ్డీపోటీలలో ప్రథమ బహుమతి మసీదు యువసేన,ద్వితీయ బహుమతి హనుమాన్ గల్లీ సుద్దాల జట్లకు ఆయన చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సహజమని ఓడిన జట్లు నిరుత్సాహం చెందకుండా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు .యువకులు,విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోడం అభినందనీయమన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్, మాజీ జెడ్పీ వైస్‌చైర్మెన్ గడ్డమీది పాండరి గౌడ్, ఎస్ఐ డి.యాకన్న, సర్పంచ్, ఎంపీటీసీలఫోరం మండల అధ్యక్షులు దార సైదులు,బొంగు శ్రీశైలంయాదవ్,నాయకులు చిందం ప్రకాష్,బండారి శ్రీనివాస్,మద్దుల బాల్‌రెడ్డి,మొగిలిపాక రవి,మొగులాల్, నిర్వహణ కమిటీ సభ్యులు మహోదయ్‌గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, మహేష్, రమేష్, శ్యాంసుందర్‌రెడ్డి, రాజు, నరేష్,మధు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీఆర్ ఫార్మా కంపెనీలో పేలిన రియాక్టర్

- ఎగిసిపడుతున్న మంటలు
- ముగ్గురికి స్వల్పగాయాలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలోని ఎస్‌వీఆర్ రసాయన పరిశ్రమలో ఆదివారం సాల్వెంట్‌ను రీసైక్లింగ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రియాక్టర్ పేలింది.దీంతో మంటలు ఎగిసిపడుతున్నాయిఇదీంతో కంపెనీలో ఏం జరిగిందో ఎవరికి తెలియకపోవడంతో కార్మికులు ఒక్కసారిగా పరుగులు తీశారు.ఆ బ్లాక్‌లో ఎంతమంది కార్మికులు పని చేస్తున్నారనేది తెలియాల్సి ఉంది.అగ్నిమాపక సిబ్బంది కంపెనీకి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదని, ముగ్గురు కార్మికులకు స్వల్పగాయాలయ్యాయని కంపెనీ యాజమాన్యం పేర్కొంది.మండలపరిధిలోని దోతిగూడెం, అత్తమ్మగూడెంగ్రామ పరిధిలో పదుల సంఖ్యలో రసాయన పరిశ్రమలు ఉండగా వాటిల్లో వందల సంఖ్యలో కార్మికులు పనిచేస్తుంటారు.పరిశ్రమలో ప్రమాదం జరిగినప్పుడు కార్మికులు పరుగులు తీశారు.గతంలో పరిశ్రమలలో ఏదో ఒక కంపెనీలో ప్రమాదాలు జరుగుతున్నా కంపెనీ యజమాన్యాలు భద్రత కల్పించకపోవడం బాధాకరమైన విషయమని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ప్రమాదాలు జరుగుతున్నప్పుడే హడావుడి చేస్తారు.తర్వాత కంపెనీల గురించి పట్టించుకునే పాపాన పోవడం లేదన్న విమర్శలు వినవస్తున్నాయి.పరిశ్రమల యజమానులు కార్మికులను ఇతర రాష్ట్రాల నుండి పనులలో పెట్టుకోవడం వారికి ఏమన్నా ప్రమాదం జరిగినప్పుడు గుట్టు చప్పుడు కాకుండా పంపిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.పరిశ్రమల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఈ ప్రాంత ప్రజలు ప్రాణాలను గుప్పట్లు పెట్టుకొని కాలమెళ్లదీస్తున్నట్టు సమాచారం.

గోలిగూడెం గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-వలిగొండ రూరల్

పులిగిల్ల గ్రామపంచాయతీ పరిధిలో మధిర గ్రామంగా ఉన్న గోలిగూడెంను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి డిమాండ్ చేశారు.ఆదివారం గోలిగూడెం గ్రామంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అనేక సమస్యలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజలు గోలిగూడెంను నూతన గ్రామపం చాయతీ చేయాలని డిమాండ్ చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించాలన్నారు .గ్రామంలో అన్ని వార్డుల్లో సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గోలిగూడెం నుండి కంచనపల్లి వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గోలిగూడెం గ్రామంలో కూరగాయలను సాగు చేస్తున్న రైతాంగానికి అన్ని రకాల నాణ్యమైన సబ్సిడీ విత్తనాలను అందించాలని కోరారు.వలిగొండ నుండి సుంకిశాల వరకు అధ్వానమైన బీటీరోడ్డుపై వెంటనే నూతన రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) నాయకులు, మాజీ ఉపసర్పంచ్ కొంతం తిరుమల్‌రెడ్డి, మారబోయిన నర్సింహ, నర్సింహారెడ్డి, మన్నెంయాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలాజీహాస్పిటల్‌లో డాక్టర్లచే వైద్యసేవలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం మున్సిపాలిటీ పరిధిలో బాలాజీ హాస్పిటల్ నందు మానవసేవే మాధవ సేవగా భావించి వివిధ డాక్టర్ల వైద్య సేవలు నిర్వహించబడుతున్నాయని హాస్పిటల్ ప్రోప్రైటర్ మహేష్ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్ రోడ్డులో ఉన్న బాలాజీ హాస్పిటల్ నందు ప్రతిరోజు ఎముకల కీళ్ల చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ ఎం. శ్రీనివాస్ ఆర్థోపెడిక్‌చే కీళ్ల నొప్పులకు, మోకాళ్లలో గుజ్జు అరుగుట, మోకాళ్ళ మార్పిడి, విరిగిన ఎముకలకు మొదలైన వ్యాధులకు చూడనున్నట్టు తెలిపారు.అదేవిధంగా కిడ్నీ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ సీహెచ్.సాధన్‌కుమార్‌చే మూత్రంలో నురగ, రక్తం, కిడ్నీలో రాళ్ళు, బీపీ, మధుమేహ వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్య, మూత్రం ఎక్కువగా రావడం, తక్కువగా రావడం, మూత్రం దారిలో ఇన్ఫెక్షన్, మూత్రం దుర్వాసన మొదలైన అన్ని రకాల సమస్యలకు, అదేవిధంగా జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎం.ఉపేందర్‌నాయక్‌చే బీపీ, షుగర్, దమ్ము, చాతిలో నొప్పి, శరీరంలో బలహీనత, ఆయాసం, దడ, అన్ని రకాల విషజ్వరాలకు మొదలైన అన్ని రకాల వ్యాధులకు చూడడం జరుగుతుందని తెలిపారు.వైద్యులు బుధవారం, శనివారం పేషెంట్లను చూస్తారని తెలిపారు.వివరాలకు ఫోన్ నెంబర్ 9951821763, 8712161763లకు కాల్ చేసి సంప్రదించాలని కోరారు.

మృత్యువు ఘాట్‌గా వీఐపీ శివాలయం ఘాట్

- ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి
- ఘాట్‌వద్ద రక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని వీఐపీ శివాలయం ఘాట్ మృత్యువు ఘాట్‌గా మారింది. కృష్ణానదిలో వరద ఉధృత్తిని తట్టుకోలేక నిటమునిగి పర్యాటకులు మృత్యువాత పడుతున్న ఘటనలు నిత్యం చోటుచేసుకుంటున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ ఘాట్‌లో అనేక సందర్భాల్లో చాలా మంది ప్రాణాలు విడిచారు. ఘాట్‌కి సంభందించి చుట్టు ఫెన్సింగ్ లేకపోవడం, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం, విద్యుత్ ఉత్పత్తి కోసం టర్బైన్లు వదలడం, ఆ నదీప్రవహంలో పర్యాటకులు కొట్టుకుపోయి మృత్యువాత పడటం సర్వసాధారణంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడే అధికారులు హడావుడి చేయడం తప్ప తీసుకోవాల్సిన జాగ్రత్తలు మాత్రం శూన్యమని స్థానికుల ఆరోపిస్తున్నారు. గతంలో జరిగిన ఘటనలు చూసైనా అధికారులు జాగ్రత్తలు తీసుకొని ఉంటే గురువారం జరిగిన ఘటనలో ముగ్గురి ప్రాణాలు విడిచేవారుకాదని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కావాల్సిన కనీస సామాగ్రిలు అందుబాటులో లేకపోవడం, గంటల తరబడి కావాల్సిన సామాగ్రిల కోసం వేచిచూడాల్సివస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యాం కృష్ణానది పుష్కర ఘాట్ శివాలయం వద్ద పిండ ప్రదనాలు చేస్తుంటారు. రాత్రి పూట చీకటి ఉండడం వలన ప్రమాదాలు ఎక్కువకగా జరుగుతున్న నందున లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అత్యవసర పరిస్థితిలో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఘాట్‌లలో చుట్టూ ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి మృత్యువు ఒడి నుండి పర్యాటకులను, స్థానికులను రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

రక్షణ వలయాలను ఏర్పాటు చేయాలి

పిట్టంపల్లి హరి కృష్ణ (స్థానికుడు)



నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని వీఐపీ శివాలయం పుష్కర ఘాట్‌లో నిత్యం పర్యాటకులతో రద్దీగా ఉంటుంది. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఘాట్ చుట్టూ రక్షణ వలయాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం స్పందించి గజ ఈతగాళ్లను, కావాల్సిన సామాగ్రిని అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి.

ప్రశ్నించడమే సైన్స్

నవతెలంగాణ-కేతపల్లి

ప్రశ్నించడాన్ని విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని తుంగతుర్తి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పీ.క్రిష్ణ అన్నారు. మండలంలోని బండపాలెం గ్రామంలో ఆదివారం జ్ఞానాదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28 సైన్స్ డే జయప్రదం చేయాలని నిర్వహిస్తున్న ఆటల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొందించడం కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలన్నారు. సైన్స్, టెక్నాలజీ ఇంత పెరగడానికి కారణమైన సైంటిస్టుల కృషిని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని చెప్పారు. విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో మంచి పౌరులుగా తయారుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు కే. ప్రభాత్, కే.వీరేశ్, సీహెచ్.అశోక్, జిల్లా దానేలు, విక్రం, భాను, సిద్దు, కిరణ్, సంతోష్, రాజు, నవదీప్, లోకేశ్, లిఖిత, భరత్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞానబాండాగారాలు

నవతెలంగాణ-వేములపల్లి



విజ్ఞాన బండగారాలు గ్రంధాలయాలని బాలసుబ్రమణ్యం అవార్డు గ్రహీత, కళాకారుడు, మాజీ ఎంపీటీసీ వల్లంపట్ల అబ్రహం అన్నారు. ఆదివారం మండలంలోని ఆమనగల్ గ్రామంలో తాళ్ల లింగయ్య సుగుణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు తాళ్ళ వెంకటేశ్వర్లు, తాళ్ల సురేష్ 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరికీ విజ్ఞానాన్ని అందించడం కోసం గ్రంథాలయాన్ని నిర్మించడం అభినందనీయన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు బంగారు భవిష్యత్తు కోసం గ్రంథాలయాలు తోడ్పడతాయన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని, ఆధునిక దేవాలయాలని కొనియాడారు. దాతలను కొనియాడి అభినందించారు. తాను పుట్టిన ఊరికి నిస్వార్థంతో ఇలాంటి సేవలు అందించడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల లింగయ్య కుటుంబ సభ్యులు, సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ ,ఎంపీటీసీ మేక లలిత రవి, ఉపసర్పంచ్ బంటు సైదులు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోళ పాపయ్య, చుక్కయ్య, ఆంజనేయులు, సందీప్, వీరేందర్, నగేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

నవతెలంగాణ-ఆలేరురూరల్

కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు.ఆదివారం మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ దూసరి అంజయ్య రియల్ ఎస్టేట్ ఆఫీస్‌ను ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలు నిరుద్యోగులు రైతుల సమస్యలను విస్మరించిందన్నారు. ఎన్నికల హామీలు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, షారాజీపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుకు కిష్టయ్య, నాయకులు పెండ్యాల నాగరాజు, అందె అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ చైర్మెన్ బండప్రకాశ్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరి

శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా బండ ప్రకాష్‌కు ఆయన అభినందనలు తెలిపారు.సీఎం కేసీఆర్‌కు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపులహరినాథ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు ఆదివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణమహోత్సవం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలపరిధిలోని వెంకటాపురం గ్రామంలోని మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థాన కొండపై స్వాతి నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం స్వామి కల్యాణమహోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో శోభన్‌బాబు, కమిటీ చైర్మెన్,ధర్మకర్తలు అర్చకులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



వివాహ వేడుకకు హాజరైన జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వలిగొండ మండల కార్యదర్శివర్గ సభ్యులు ఫైళ్ల గణపతిరెడ్డి మేనకోడలు ఉదయ భాను-నవీన్‌రెడ్డి గార్ల వివాహ వేడుకలో(రాయగిరి) సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,పులిగిల్ల మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామానికి చెందిన బత్తిని రమేష్ కూతురు వివాహానికి ఆదివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జెడ్పీటీసీ నగేష్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భీమగాని కిషన్,భార్గవ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

పట్టణకేంద్రానికి చెందిన స్వర్గం రామచంద్రం ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు.ఆయన కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్,చెలమనపల్లి లక్ష్మణ్, పుల్లంగారి శ్రీకాంత్,చింతం వేణు,సంగం వేణు, హరిబాబు, ఎండి.హైమద్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయాలసిస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలో గల జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరుకానున్నారు.



సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హైదరాబాదులోని ఆర్టీసీ కళా మండపంలో కేక్ కట్ చేసి ఘనంగా అభిమానుల మధ్య నిర్వహించారు.ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జనగాం ఉపేందర్‌రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సంజీవరెడ్డి దంపతులు కార్మిక కర్షక వర్గాల పట్ల చేస్తున్న కృషి పట్ల పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిట్యాల వాసికి ప్రతిష్టాత్మకమైన అవార్డు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణానికి చెందిన డాక్టర్ జిట్టా కృష్ణకు ప్రతిష్టాత్మకమైన అవార్డు దక్కింది. విద్యారంగానికి చేసిన సేవలను గుర్తిస్తూ వంశీ టీవీ, మోర్ట్ ఫౌండేషన్ వారు "ఇంటర్నేషనల్ ఎక్స్ క్లూజివ్ స్టార్ అవార్డు" ను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ప్రస్తుతం ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా జిట్ట కృష్ణకు పలువురు అభినందనలు తెలిపారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని ప్రకాష్ నగర్‌కు చెందిన మూసిని నాగేందర్ ఇటీవల అనారోగ్యంలో మృతి చెందగా పేదరికంలో మగ్గుతున్న ఆ కుటుంబానికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 20 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని పట్టణ కన్వీనర్ భావండ్ల పాండు తెలిపారు. ఆపదలో ఉన్న పద్మశాలీలను సంఘం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు కేసు వెంకటేశం, చిలుకూరి బాలు, పట్టణ ప్రధాన కార్యదర్శి జల్లా బిక్షం, ఉపాధ్యక్షుడు జల్ల రాంబాబు, కోశాధికారి రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్లతో...ప్రజలకు తిప్పలు...

- రద్దీ ప్రదేశాలలో సైతం ఆగని వేగం
- రోడ్లంతా గుంతల మయం
- దుమ్ముతో వాహనాలకు తీవ్ర ఇబ్బందులు
- ఒకేసారి రెండు మూడు టిప్పర్లు రాక
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న యాజమాన్యాలు

నవతెలంగాణ-మర్రిగూడ



గత కొన్ని సంవత్సరాలుగా మర్రిగూడ మండలంలోని శివన్నగూడ రిజర్వాయర్ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా రిజర్వాయర్‌కు కావలసిన మట్టిని చండూరు మండలం ఇడికూడా గ్రామంలోని చెరువు నుండి టిప్పర్‌ల సహాయంతో తీసుకురావడం జరుగుతుంది. ఈ క్రమంలో టిప్పర్లు మితిమీరిన వేగంతో అడ్డు అదుపు లేకుండా నువ్వా నేనా అన్నట్టు అతివేగంగా వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి అంటూ తేడా లేకుండా అన్నివేళల్లోను అదే వరవడిని కొనసాగిస్తున్నారని జనం వాపోతున్నారు. ఉదయం వేళల్లో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలోను టిప్పర్లు అదే విధంగా వస్తున్నాయని, పాఠశాలల వాహనాలు, ఇతర వాహనాలు రద్దీగా ఉన్న ఏమాత్రం ఆలోచించకుండా వేగాన్ని తగ్గించకుండా వెళ్లడం భయాందోళన కలిగిస్తున్నాయి. చిన్నపిల్లలు, పాఠశాల విద్యార్థులు, వృద్ధులు రోడ్లపై తిరగాలన్న భయపడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్లు పూర్తిగా ఇతర రాష్ట్రాలు వాళ్ళు కావడం, వాళ్లకు తెలుగు అర్థం కాకపోవడం దాని మూలంగా వారు చెప్పిన వినిపించుకోకుండా అదే తంతును కొనసాగిస్తున్నారని అంటున్నారు. రోడ్డుపై వెళ్తున్నప్పుడు ఎప్పుడు ఎలాంటి ప్రమాదం పొంచి ఉంటుందోనని జనం భయపడుతున్నారు.

రోడ్లు మొత్తం గుంతల మయం



నిత్యం టన్నుల కొద్ది బరువుతో టిప్పర్ రాకపోకలు కొనసాగుతున్నడంతో రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా మారి ఇతర వాహనాలకు, పాదాచారులకు, గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నాయి. మట్టి తేలి దుమ్ము, ధూళి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాది మరిస్తే గుంతలతో ఎలాంటి ముప్పు కలుగుతుందోనని జాగ్రత్త పడవలసిన అవసరం నెలకొన్నది అంటున్నారు. ఏదో నామమాత్రంగా ఊర్లలో రోడ్లపైన ఉదయం సాయంత్రం రెండుసార్లు దుమ్ము లేవకుండా ట్యాంకర్ల సహాయంతో వాటర్ చల్లుతున్నారు. తప్ప ఊరు బయట టిప్పర్ల రాకపోకలతో వస్తున్న దుమ్ము దూలిని పట్టించుకునే నాధుడే లేడని వాపోతున్నారు.

ఒకేసారి రెండు మూడు వాహనాలు రాక

టిప్పర్ వాహనాలు ఒకేసారి రెండు మూడు రావటంతో ఇతర వాహనాలకు రోడ్డుపైన నడిచే జనానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, ఆ బండ్ల శబ్దానికి రోడ్డుకు దగ్గరలో ఉన్న ఇండ్లలోని సామాన్లు అదిరి కింద పడుతున్నాయని సదరు మహిళలు పేర్కొంటున్నారు. రోడ్లకి పక్కన ఉన్న ఇండ్లలోని చిన్నపిల్లలను బయటికి పంపించాలంటే ఇబ్బందిగా ఉందని నిత్యం వాళ్ళని కాపాడుతూ ఇతర పనులకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటున్నదని కొంతమంది మహిళలు చెబుతున్నారు. ఎంత చెప్పినా సంబంధిత యాజమాన్యాలు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలి

రిజర్వాయర్ పనులు చేపట్టటానికి కాంట్రాక్టు కుదుర్చుకున్న యాజమాన్యాలు ప్రజల పట్ల అశ్రద్ధ వహించకుండా టిప్పర్ల రాకపోకల ద్వారా ఎలాంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా చొరవ తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుచున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు కూడా రోడ్లన్నీ పరిశీలించి ఏర్పడిన గుంతల ద్వారా ప్రమాదాలు జరగకుండా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, లేని పక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టి టిప్పర్ రాకపోకలను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు.

డ్రైవర్లకు చెప్పిన పట్టించుకోవటం లేదు

కొలుగూరి రఘుపతి (మేటి చందాపురం)



టిప్పర్లు నడిపే డ్రైవర్లు ఇతర రాష్ట్రాలకు చెందిన కావటం, వారికి తెలుగు సరిగా అర్థం కాకపోవడంతో పలుమార్లు మందలించినా కూడా వారి ప్రవర్తనలో మార్పు రావటం లేదు. చీకట్లో నడవాలంటే గుంతల మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. చిన్నపిల్లలను రోడ్లు దాటలేని పరిస్థితి నెలకొన్నది.

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

అయితగోని నరసింహ(లెంకలపల్లి)



టిప్పర్ల రాకపోకల ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి. డ్రైవర్లు అధికంగా ఇతర రాష్ట్రాల వాళ్ళు కావడంతో వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి తగు హెచ్చరికలు జారీ చేయాలి. ఆర్ అండ్ బీ అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పాడైపోయిన రోడ్లకు తక్షణమే మరమ్మతులు ప్రారంభించాలి.

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడానికే మోడల్ టెస్టులు

- కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే భవిష్యత్
- ఎస్ఐ సంపత్‌కుమార్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడానికి మోడల్ టెస్టులు నిర్వహిస్తారని ఎస్ఐ సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఆర్ ప్రీమియర్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించారు. టాలెంట్ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని విడుదల చేయడానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ ఎస్ఐ సంపత్‌కుమార్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి హాజరై ప్రశ్నా పత్రాన్ని విడుదల చేసి



మాట్లాడారు.ఎస్ఎఫ్ఐ పదో తరగతి విద్యార్థులకు మార్చి నెలలో జరగబోయే పరీక్షల ముందు పదో తరగతి విద్యార్థులకు భయాన్ని పోగొట్టడం కోసం నిర్వహిస్తున్న ఈ టెస్ట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ చదువు పోరాటం అనే స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీ ప్రపంచంలో నిలవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం వైపు వెళ్లాలంటే ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు వెళ్లగలరన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు పదో తరగతిలో మంచి ఫలితాలు రావాలని ఎదురు చూస్తున్న పరిస్థితుల్లో విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకం చేడకుండా ఉండాలంటే బాగా చదివి ఇలాంటి పోటీ పరీక్షలలో హాజరైతేనే ఎంతవరకు చదివాము ఇంకా ఎంతవరకు కష్టపడితే విద్యార్థులు అనుకున్న లక్ష్యం చేరుకోగలుగుతామని అంచనా వేసుకోవడం కోసం ఈ పోటీ పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. ఇంతటి పేదరికాన్ని జయించాలన్నా చదువు ఒకటే మార్గం అన్నారు. విద్యార్థుల సృజనాత్మక ను వెలికి తీయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. పేద మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో దాదాపు 600మంధి విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది నాగిరెడ్డి, కానిస్టేబుల్ మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపునరేష్, ఖమ్మంపాటి శంకర్, బిట్టు, రేణుక, అనీల్, వేణు, గణేష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడానికి మోడల్ టెస్టులు దోహదపడతాయని టూ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు దిరావత్ రవినాయక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సార్ ప్రీమియర్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులు నిర్వహించారు. ప్రశ్న పత్రం విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో దాదాపు 700 మంధి విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, యూటీఎఫ్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ చారి, సీఐటీయూ జిల్లా నాయకులు గౌతమ్‌రెడ్డి, డివైఎఫ్ఐ



జిల్లా అధ్యక్షులు రవినాయక్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి వెంకన్న, జేవీవీ జిల్లా కార్యదర్శి అమరయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్, ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, వదూద్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకాష్, మనోహర్, అఖిల్, సమద్, గానీ, సాయి, బన్నీ, చిన్ను, మోహన్, చందు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ : విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల అంకితభావంతో చదివి భవిష్యత్తులో అనేక ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్



అధ్యక్షుడు జగదీష్ అన్నారు. ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ సాగర్ డివిజన్ కమిటీ సభ్యులు మహేష్, గోపి, నారి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి మోడల్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయని డీవైఎఫ్ ఐ మండల కార్యదర్శి వినోద్‌నాయక్, మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు డీ. శ్రీను నాయక్ అన్నారు. దామరచర్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మోడల్ టెస్ట్ ప్రశ్నా పత్రాన్ని విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడారు. దామరచర్ల మండల కేంద్రంలో దాదాపు 250 మంధి విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్, శివ తరుణ్, విజయ్, అజయ్, అనీల్, వేణు, గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో బీసీకులాలను చేర్చే తీర్మాణం వెనక్కు తీసుకోవాలి

- తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తెలంగాణ రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉన్న వాల్మీకి, బోయలతో పాటు బేదర, కిరాత, మాలి, తలయారి, చుండు వాళు, కాయితీ లంబాడా, భాట్ మధురాలు, చమర్ మధురాలను ఎస్టీ తెగల జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్లాపురం తండా గ్రామ సర్పంచ్ కొర్ర బిచ్చ నాయక్‌తో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కొర్ర శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో పాలక పార్టీల ఓటుబ్యాంకు రాజకీయాల కోసం ఎస్టీ జాబితాలో ఇతర కులాలను కలిపేందుకు ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గిరిజనులకు రిజర్వేషన్ పెంచకుండానే గత నెలలో కొత్తగా 15 బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు ద్రోహం చేసిందని ఆరోపించారు. గతంలో తిరస్కరించిన కులాలను బలవంతంగా ఎస్టీ జాబితాలో కలిపేందుకు మరోసారి తీర్మానం చేయడం ఆ కులాలతోపాటు గిరిజనులను మోసం చేయడమేననీ విమర్శించారు. కేవలం ఓటు



బ్యాంక్ రాజకీయాల కోసం ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపకుండా వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే గిరిజన సంఘాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొర్రదేవునాయక్, తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాజునాయక్, కుర్ర అశోక్‌నాయక్ కుర్ర బాలునాయక్ కుర్ర మోతిలాల్‌నాయక్, రమావత్ స్వామినాయక్, కుర్ర మంగ్యానాయక్, మునినాయక్, రమావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్ : ఎస్టీ జాబితాలో ఇతర కులాలను కలిపేందుకు ప్రయత్నిస్తూ లంబాడీలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దనావత్ సిద్దునాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఎల్‌హెచ్‌పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



అసెంబ్లీలో ఎస్టీ కులంలో వేరే కులాలను కలిపే తీర్మానం చేసి కేంద్రానికి పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ దనావత్ చందునాయక్, నాయకులు అడవత్ రాముునాయక్, ఇస్లవత్ శివనాయక్, నాగరాజునాయక్, చంటి నాయక్, కిరణ్‌నాయక్, మనినాయక్, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బైక్ మెకానిక్ వర్కర్స్ అందరికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

నవతెలంగాణ-దామరచర్ల

బైక్ మెకానిక్ లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సీఐటీయూ మండల కన్వీనర్ దయానంద్ డిమాండ్ చేశారు. దామరచర్లలో ఆదివారం బైక్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ ఎన్నికల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బైక్ మెకానిక్‌లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా, ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు పాపా, డివైఎఫ్ఐ నాయకులు వినోద్, సీఐటీయూ మండల ఉపాధ్యక్షులు సుభాని తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

బైక్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులుగా ఎస్ కే. బాషా, ప్రధాన కార్యదర్శిగా ఓ.బిక్షం, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా రమేష్, కమిటీ సభ్యులుగా భాస్కర్, షబ్బీర్, తదితరులు ఎన్నికైయారు.

ఉదయ్ చికిత్సకు లిటిల్ సోల్జర్స్ సాయం

నవతెలంగాణ-నకిరేకల్

సూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామానికి చెందిన మకరబోయిన ఉదయ్ కుమార్ చికిత్స నిమిత్తం నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గత ఆదివారం బైక్‌పై ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి బ్లడ్ క్లాట్ అవడంతో ఖమ్మం జిల్లా కేంద్రంలోని వినాయక్ హాస్పిటల్ ఐసీయూలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం వారి ఇంటికెళ్లి బాధితుని అమ్మమ్మ పిచ్చమ్మకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, బీ.నాగరాజు పాల్గొన్నారు.

కనకదుర్గ దేవాలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గ దేవాలయ గరుడ ధ్వజస్తంభ నిర్మాణం కోసం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందజేసిన రూ. లక్ష అందజేశారు. గ్రామ ఎంపీటీసీ సామ మల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ రవీందర్‌రెడ్డిలు ఆదివారం దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సురేందర్‌రెడ్డి, కందాల వెంకటరెడ్డి, మూసుకు రాజు, పురం వీరయ్య, కోమటిరెడ్డి జానిరెడ్డి, సామ సత్తిరెడ్డి, జిల్లాల వెంకటరెడ్డి గుడిపల్లి బాల నరసయ్య, పొట్ట బత్తుల వెంకటేశం తదితరులున్నారు.



పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యతే ఉద్దీపన లక్ష్యం

- మెగా జాబ్‌మేళాలో మాజీ ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా జాబ్ మేళా కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్‌తో కలిసి వేముల మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేద విద్యార్థికి అండగా ఉండటమే ఉద్దీపన లక్ష్యమన్నారు. మెగా జాబ్ మేళా ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఆసరాగా నిలుస్తుందన్నారు. పేద విద్యార్థుల కన్న కలలను నెరవేర్చుటలో ఉద్దీపన అండగా ఉంటుందన్నారు. వారం రోజులుగా సుమారుగా 6 వేల పైచిలుకు అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా నేడు నిర్వహించిన జాబ్ మేళాలో 1024 మంది ఎంపిక కాబడి నియామక పత్రాలు అందుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడ ఫౌండేషన్ ద్వారా మర్నిని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్ మాట్లాడుతూ వీరేశం ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజార్ల శంబయ్య, వీ3 ఛానెల్ చైర్మెన్ కాసం సత్యనారాయణ, కంపెనీల ప్రతినిధులు, ధృవ్ కన్సల్టెన్సీ మన్మోహన్, సత్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎల్లేష్

నవతెలంగాణ-చందంపేట



ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు ముదిగొండ ఎల్లేశ్ మాదిగని రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నారు. ఆదివారం హైద్రాబాద్‌లో జాతీయ అధ్యక్షులు మేడిపాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ముదిగొండ ఎల్లేష్ మాదిగను నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ చేతుల మీద నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేద కుటుంబానికి చెందిన గోలి సంజయ్ గాంధీ మృతి చెందారు. ఆదివారం టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దైద రవీందర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ. 5000 మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట యూసుఫ్, చనగోని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, నల్గొండ సాయి, జావీద్, దైద సురేష్, దయాకర్, తిరుమలేష్, శీను, వెంకటేష్, నవీన్, బొప్పని శీను, తదితరులు పాల్గొన్నారు.



రాములమ్మకు ఘనమైన నివాళి

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తల్లి రాములమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆమె చిత్రపటానికి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు వేముల గోపినాథ్, నార్కట్‌పల్లి రమేష్, ఇంద్రకంటి రమేష్ తదితరులున్నారు.

రహదారుల దిగ్బంధంకు వీహెచ్‌పీస్ మద్దతు



- జాతీయ అధ్యక్షులు వేణుగోపాల్‌రావు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నేడు జరుగుతున్న జాతీయ రహదారి 65 ఇబ్బందానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి మూర్తి మద్దతు ఇస్తున్నట్టు ఆ సంఘం జాతీయ అధ్యక్షులు ఎల్.వేణుగోపాల్‌రావు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గడ్డం కాసిం, జిల్లా అధ్యక్షులు వెంకన్న యాదవ్, నాయకులు రాంబాబు, కోఆర్డినేటర్ షణ్ముఖరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెరిక శీను, జలంధర్, సైదులు, నక్క అశోక్, సైదులు పాల్గొన్నారు.

మాంద్రను ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా

- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మాంద్ర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాంద్ర గ్రామంలో.ఆదివారం గ్రామపంచాయతీ దగ్గర షెడ్డు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు అన్ని వార్డులలో సీసీ పూర్తయ్యాయని, మిగిలిన రోడ్లు, డ్రెయినేజీని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీపీకి గ్రామ సర్పంచ్ దొండ సౌమ్య రమేష్ సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చేతరాజు రమేష్, మాజీ ఉపసర్పంచ్ తరాల శ్రీశైలంయాదవ్, వార్డ్ సభ్యులు గురజారాములు, గుండె రవి, మల్లెబోయిన అనిత, రామలింగం, ప్రజ్ఞాపురం లింగస్వామి, కో ఆప్షన్ సభ్యులు వడ్డేపల్లి లింగయ్య, పంగ రాములు, గ్రామశాఖ అధ్యక్షుడు అల్లాస్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేని కలిసిన భూ నిర్వాసితులు

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితులు కలిసి మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెండు మూడు రోజులలో భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, శివన్నగూడ ఎంపీటీసీ గోపాల్, అయితగోని జంగయ్య వెంకన్న, బలరాం, అబ్బయ్య వెంకటయ్య, రాములు, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు

- నాగం ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ వర్షిత్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం కనగల్ మండలంలోని ఎడవెల్లి గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించి కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ రవి గౌడ్, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ తీరం దాసు కనకయ్య, జిల్లా శేఖర్, యూత్ ప్రెసిడెంట్ ముచ్చపోతుల నరేష్, లింగస్వామి,మ నాగార్జున, సైదులు, భోగరాజు శ్రీను, ఎడవల్లి యూత్ ఫౌండర్ కోర్వి శ్రీనివాస్, డాక్టర్ స్వప్న, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ శోభన్‌బాబు, నగేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని గుమ్మడ వెల్లి గ్రామానికి చెందిన బచ్చన బోయిన యాదయ్య, నాగమ్మ కుమార్తె వివాహం ఆదివారం పీఏ పల్లి మండలంలోని అజ్మాపురం గ్రామంలో వివాహం జరిగింది. ఈ వివాహానికి ముఖ్య అతిథులుగా కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు హాజరై అక్షంతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, గుమ్మడవెల్లి మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, ఉప సర్పంచ్ మంగ్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు మహేందర్, ఖదీర్, సేవ, తదితరులు పాల్గొన్నారు.



ఉదయ్‌కుమార్ చికిత్సకు ఆర్థికసాయం

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన మకరబోయిన ఉదయ్‌కుమార్ గురుకుల పాఠశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు.గత ఆదివారం బైకు నుండి ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి అతనికి తలలో బ్లడ్ ఫ్లాట్ అయ్యింది.దీంతో నకిరేకల్‌కు చెందిన లిటిల్‌సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు ఖమ్మం పట్టణంలో వినాయక హాస్పిటల్లో ఐసీయూలో ఆయనకు రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేశ్, బీసు నాగరాజు పాల్గొన్నారు





అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
సోమవారం 13 ఫిబ్రవరి 2023

పాదయాత్రకు బయల్దేరిన పంచాయతీ సిబ్బంది

నవతెలంగాణ-కోదాడరూరల్

పాలకుర్తిలో జరుగుతున్న పంచాయతీ సిబ్బంది పాదయాత్ర ప్రారంభోత్సవానికి మండలం నుండి వాహనాల ద్వారా పంచాయతీ సిబ్బంది సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక మంలో మండల అధ్యక్షులు ముత్తయ్య, కరీం, సురేందర్, జిల్లా రామకృష్ణ, లింగయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్, ప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, లలిత, రఘు, ఉపేందర్ పాల్గొన్నారు.



బాల బాలికల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు చెస్ దోహదం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు చెస్ పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్ నాయక్, జూనియర్ ఛాంబర్ అధ్యక్షులు గుండా సతీష్ అన్నారు.జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సాయిదీప్తి నర్సింగ్ హెూమ్ సహకారంతో ఆదివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చదరంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారు బహుమతి ప్రదానం చేసి మాట్లాడారు. చెస్ క్రీడాకారులు తమ ఆటలో నైపుణ్యాన్ని పెంపొందించు కునేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 150 మంది చెస్ క్రీడాకారులు హాజరై తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు.చెస్ క్రీడాకారులు ఎక్కడ పోటీలు నిర్వహించిన హాజరై తమ ఆటలో ప్రతిభను మెరుగుపర్చుకొని ప్రపంచ విజేతలుగా నిలవాలన్నారు.అనంతరం ఆయా ఏజ్ గ్రూప్స్‌లో విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి షీల్డ్‌లు అందజేశారు.చెస్ మాస్టర్ కవిత సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికరి రాచకొండ శ్రీనివాస్, యద కిరణ్, బజ్జూరి శ్రీను, బెజగం ఫణి, తేరట్‌పల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శిఖర ప్రతిష్ఠ

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో కొలువైన ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ఆదివారం పవిత్రోత్సవాలు ముగింపులో భాగంగా స్వామి వారికి శాంతికల్యాణం అత్యంతవైభవంగా నిర్వహించారు.హైదరాబాదుకు చెందిన శ్రీమాన్ ఆరుట్ల రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో కలశ గోపురం, శిఖర ప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, వలహారణం, నవకళశ స్నపనం,అభిషేకం,లక్ష్మీ నరసింహాస్వామి వారికి యాగశాలలో శాంతిహోమం జరిపించారు.ఆదివారం కావడంతో భక్తులు ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ చకిలం కృష్ణకుమార్,అర్చకులు కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ రామయ్య, బంధకవి కృష్ణమోహన్, మధుసూదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్‌లేని వాహనాలపై ప్రయాణం వద్దు

నవతెలంగాణ-సూర్యాపేట

వాహనదారులు ప్రతిఒక్కరూ వాహన పత్రాలు కలిగి బండి నెంబర్ ప్లేట్‌తో వాహనాలు నడపాలని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ హెచ్చరించారు.ఆదివారం సాయంత్రం స్థానిక పోస్టాఫీస్ వద్ద బండి నెంబర్ ప్లేట్, వాహన పత్రాలు లేని వాహనదారులను గుర్తించి అవగాహన కల్పించారు.ప్రతి ఒక్క వాహనదారుడు ఇన్సూరెన్స్ తప్పకుండా తీసుకోవాలని బండి కొనుగోలు చేసిన వెంటనే రిజిస్ట్రేషన్ నెంబర్ బండి వేయించుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా ఆటోలో డెక్కులు వినియోగిస్తున్న ఆటోల నుంచి డెక్కులను తీసివేయించారు.మొత్తం నెంబర్ ప్లేట్ లేని 22 వాహనాలను సీజ్ చేయడంతో పాటు నెంబర్ వేయించుకున్న వాహనాలను రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు శ్రీకాంత్, అశోక్, వెంకట్‌రెడ్డి, ఆరీఫ్, సైదులు, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతిఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రమేష్‌చంద్ర,జూనియర్ చాంబర్ ప్రెసిడెంట్ గుండా సతీష్ అన్నారు.ఆదివారం స్థానిక 45వ వార్డులో గండూరి జానకమ్మ ఉచిత వాటర్‌ప్లాంట్ వద్ద జరిగిన ఉచిత షుగర్, కొలెస్ట్రాల్ టెస్టులను వారు ప్రారంభించి మాట్లాడారు.మన చుట్టూ ఉన్న పరిసరాలలో వుండే అపరి శుభ్రత, దుమ్ము, ధూళి, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం వలన వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.మనం తినే ఆహారంలో మసాలాలు, కారం అధికంగా తినడం వలన కూడ ఆరోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు.డయాబెటిస్, కొలెస్ట్రాల్ వంటి వ్యాధుల నిర్ధారణకు పద్మశాలి యువజన సంఘం సభ్యుల ఆలోచన మేరకు లయన్స్ క్లబ్, జూనియర్ చాంబర్ సహకారంతో పట్టణంలో పలు వార్డులలో ప్రతి ఆదివారం ఉచితంగా బ్లడ్ టెస్టులు నిర్వహించే బృహోత్తర కార్యక్రమం మూడు వారాల నుండి నిర్వహిస్తున్నామని వివరించారు.స్థానిక 37,42వ వార్డులలో క్యాంప్‌లు నిర్వహించినప్పుడు ప్రజలనుండి మంచి స్పందన, ప్రోత్సాహం లభించిందని, పట్టణ ప్రముఖులు, మిత్రుల సహకారంతో ఈ కార్యక్రమం పట్టణంలోని అన్ని వార్డులలో నిర్వహిస్తామని చెప్పారు.అనంతరం అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ గంజి రాంచరణ్, సిబ్బంది 45 వ వార్డు ప్రజలకు డయాబెటిస్, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్ ఎస్టేట్‌వ్యాపారి పిశిక వీరయ్య, అవార్డు ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు నూకలవెంకటరెడ్డి, లయన్స్ క్లబ్ ట్రెజరర్ రాచకొండ శ్రీనివాస్, సెక్రటరీ యాదా కిరణ్, మిట్టపల్లి రమేష్, ముప్పారపు విద్యాసాగర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మిట్టకోల యుగంధర్ , పున్నం వెంకన్న, వొవల్దాస్ జగదీష్, దూలం నగేష్, లతీఫ్,నామా వేణు, కస్తూరి నవీన్, కుక్కడపు సాలయ్య, భిక్షం, కల్యాణ్, సందీప్, కల్యాణ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బొడ్రాయి,ముత్యాలమ్మ పండుగ వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఆదివారం బొడ్రాయి,ముత్యాలమ్మల పండుగ (రెండవసారి) వేడుకలను సర్పంచ్ కొంపల్లి రాంరెడ్డి, ఎంపీటీసీ బత్తుల యాదమ్మ,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బొడ్రాయికి జలాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యూత్‌సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఐటీయూ పోరాట ఫలితంగా పెరిగిన వేతనాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

సీఐటీయూ పోరాట ఫలితంగానే రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం పెంచారని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు అన్నారు. ఆదివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది మధ్యాహ్న భోజన కార్మికులు అతి తక్కువ వేతనంతో పిల్లలకు భోజనం వడ్డిస్తున్నారని, ఈ తరుణంలో కార్మికులను ఐక్యం చేసి అనేక ఉద్యమాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం కార్మికులకు 3000 రూపాయల వేతనం ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, సీఐటీయూ పోరాట ఫలితంగానే కార్మికులకు వేతనాలు పెరిగాయన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే అమలు చేయాలని వేతనంతో పాటు గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని, ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసి ప్రభుత్వం నుండి వారికి గుర్తింపు కార్డులు, వంట షెడ్లను నిర్మాణం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లును వెంటనే విడుదల చేయాలని, వేతన జీవో అమలయంత వరకు రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులను చైతన్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం టౌన్ అధ్యక్షురాలు గురజాల తిరుపతమ్మ కార్యదర్శి సుంకర అన్నపూర్ణమ్మ రామానుజమ్మ, కుమారి, పుష్ప, సావిత్రి, బుజ్జి, వెంకటరమణ, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-తుర్కపల్లి

అపూర్వ సమ్మేళన తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల చెందిన విద్యార్థులు 2006బి2007 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కొన్ని సంవత్సరాల తరువాత స్నేహితులు కలుసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ విద్యార్థులు పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యను బోధించిన ఉపాధ్యాయులను మర్చిపోకుండా ఇలాంటి సమ్మేళనం చేయడం ఎంతో సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, విజయ్ కుమార్ ,రంగారెడ్డి, రమాదేవి, వెంకటేశ్వర్, కృష్ణ, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. విద్యార్థులు పశుపతి, అన్నపూర్ణ, వినోద, రజిత ,సుకన్య అనిత, కల్పన, ఉపేంద్ర, భాస్కర్, ప్రవీణ్,శేఖర్‌రెడ్డి, శ్రీశైలం, మహేష్ ,రాజు, నవీన్ పాల్గొన్నారు.

విద్యుత్ కోతలను నిరసిస్తూ...

13 ,14వ తేదీలలో జరిగే నిరసనను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి విధిస్తున్న విద్యుత్ కోతను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 13, 14వ తేదీలలో జిల్లావ్యాప్తంగా సబ్‌స్టేషన్ల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లావ్యాప్తంగా కొంతకాలంగా వ్యవసాయరంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా విద్యుత్ కోత విధించడం మూలంగా లక్షలాది ఎకరాల వరి పంట తీవ్రంగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే విద్యుత్ కోతలను నివారించి 24 గంటలు వ్యవసాయానికి విద్యుత్ అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 13 ,14వ తేదీలలో జిల్లావ్యాప్తంగా ఉన్న సబ్ స్టేషన్ ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లిసైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి



బాలికల చదువుతో సమాజం అభివృద్ధి

నవతెలంగాణ-సూర్యాపేట

బాలికల చదువుతో సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.ఆదివారం స్థానిక గ్రంథాలయంలో సేవ్ ది గర్ల్ చైల్డ్ సంస్థ వ్యవస్థాపకులు చంచల్ గూడ సెంట్రల్ జైల్ ఎస్పీ నవాబ్ శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రూప్ -4 పోటీ పరీక్షల మెటీరియల్‌ను అందజేసి మాట్లాడారు.మెరుగైన సమాజం కోసం ఆడపిల్లలను గౌరవించాలని తెలిపారు.పోటీపరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఉన్నతలక్ష్యాలను సాధించేందుకు తమ వంతు సహాయంగా మెటీరియల్‌ను అందజేసిన సేవ్ ది గర్ల్ చైల్డ్ సంస్థను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదివి తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేస్తుందన్నారు. వీటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆ సంస్థ సభ్యులు చంచల్‌గూడ సెంట్రల్ జైలు సీనియర్ అసిస్టెంట్ మంచాల గోపికృష్ణ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా ఇప్పటికే పేద బాలికలకు తమ వంతు ఆర్థికసహాయాన్ని ,చదువుకు ఉపయోగపడే మెటీరియల్ అందజేశామని తెలిపారు. మరి ఎవరికైనా మెటీరియల్ కావాలని అనుకునేవారు గ్రంథాలయ సెక్రెటరీ కలిసి తమ పూర్తి వివరాలను తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్ శ్యాంసుందర్‌రెడ్డి,కౌన్సిలర్ నిమ్మల స్రవంతి శ్రీనివాస్‌గౌడ్, వ్యక్తిత్వ వికాస నిపుణులు పూర్ణ శశికాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర విభజన హామీల అమలులో విఫలం

- వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి
- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రాష్ట్ర విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్, రాష్ట్రపతి ప్రసంగంలో కనీసం హామీల అంశం ప్రస్తావన జరగలేదని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలలో కీలకమైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీలకు కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా ఎటువంటి కేటాయింపులు కూడా జరపలేదన్నారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు వేలాది కోట్ల రూపాయలు మంజూరు చేశామంటూ చెప్పుకుంటూ నామమాత్రంగా నిధులు విడుదల చేసి చేతులు దులుపుకున్నారన్నారు. దేశంలో ప్రజల సొత్తయిన ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అదాని వంటి కార్పొరేటర్లకు విక్రయిస్తూ దేశాన్ని దివాలా దిశగా తీసుకువెళ్నారన్నారు. ఇప్పటికే విమానాశ్రయాలు, నౌకా కేంద్రాలు, విద్యుత్ సంస్థలను విక్రయించారని ఆందోళన వ్యక్తం చేశారు. అదాని విషయంలో అమెరికాకు చెందిన హెడెన్ బర్గ్ ప్రకటన తదుపరి లక్షల కోట్ల షేర్ల పెట్టుబడులు ఆవిరై పోయినప్పటికీ ప్రభుత్వం కనీసం సమాధానం చెప్పడంగాని, జాయింట్ కమిటీ ఏర్పాటుచేసి విచారించడంగాని చేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నేతలు ఇటీవల విద్యుత్ సరఫరా అంతరాయాలపై నోరు మెదపడం లేదన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెంలో గల ముగ్గుల పరిశ్రమల యజమానుల వద్ద ఆ మండలానికి చెందిన పోలీసులు అక్రమంగా కేసులు బనాయించి రూ.16 లక్షలు వసూలు చేసినట్లుగా తమకు తెలిసిందన్నారు. ధనార్జనే ధ్యేయంగా కొందరు బీఆర్ఎస్ నాయకులు ఈ తరహా దందాలకు తెరలేపారన్నారు. పరిశ్రమ యజమానుల వద్ద వసూలు చేసిన నగదు పై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ. నిజాముద్దీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, మఠంపల్లి మండల అధ్యక్షులు భూక్య మంజీనాయక్, మాజీ ఎంపీపీ అప్పయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



కోతల్లేకుండా నాణ్యమైన విద్యుత్‌సరఫరా చేయాలని ధర్నా

నవతెలంగాణ-చివ్వెంల

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పిలుపు మేరకు సూర్యాపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ పిట్ట రాంరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని, తిరుమలగిరి గ్రామ సబ్‌స్టేషన్ ముందు రైతులతో కలిసి ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మూగ వెంకట్రాంరెడ్డి మాట్లాడారు.కోతలు లేని 24 గంటల కరెంటు ఇస్తామని చెప్పిన కేసీఆర్ మాటతప్పి ఇప్పుడు దశలవారీగా ఏడుగంటల విద్యుత్ ఇవ్వడంతో రైతులు ఇబ్బందుల పాలు పడుతు న్నారన్నారు. సమయపాలన లేకపోవడంతో ఎన్నో ఇక్కట్లకు గురవు తామన్నారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల సంజీవ్, రాఘవరెడ్డి, నెమ్మాది మల్సూర్, ఎండీ రఫీ, సరిత, అంజి, సురేష్, గోపిరెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో...

పెన్‌పహాడ్ : రైతులకు 24 గంటల కరెంటు అందచేయాలని వైఎస్ఆర్‌టీపీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్. షర్మిల ఆదేశాల మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి సూచనల మేరకు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో రైతులతో కలిసి ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాడోజు జనార్ధనచారి ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధనచారి మాట్లాడుతూ కరెంటు మంత్రి నియోజకవర్గంలో రైతులకు 24 గంటల కరెంటు కరువైందన్నారు. ఈ కార్యక్రమం ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బచ్చలకురి రవికుమార్, నాయకులు మామిడి పరశురాంగౌడ్, మేకల సైదులు, సురేష్ నాగయ్య హుస్సేన్, రాములు తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంలలో...



నాణ్యతా ప్రమాణాలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో గతంలో ఓ ప్రయివేట్ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డికి గ్రామ ప్రజలు ప్రధాన రహదారి సమస్యతో అవస్థ పడుతున్నామని శాశ్వత పరిష్కారం చూపాలని అభ్యర్థించిన వెంటనే స్పందించి మండల పరిషత్ నిధులు 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆ నిధులతో చేపడుతున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రధాన రహదారి లోతట్టుగా ఉండడంతో నీరు నిల్వ ఉండి తీవ్ర అవస్థలు పడుతున్నామని విన్నవించగా సమస్య తీవ్రంగా ఉన్నందున శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో మండల పరిషత్ నిధులు 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు, ఉపసర్పంచ్ షేక్ హుస్సేన్ బీ, వార్డు సభ్యులు మెట్టు వసంత లక్ష్మీ, షేక్ అబ్దుల్ నబీ, శెట్టి వీరరాఘవయ్య,శెట్టి నర్సింహారావు, శెట్టి లింగరావు, శెట్టి వెంకట్, పసుపులేటి రామాంజి, శెట్టి ఉపేందర్, శెట్టి రామకృష్ణ, పసుపులేటి రంగారావు, మాధవరావు, గోవిందరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ రావు, భాను తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

పాలకవీడు :అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని స్వచ్ఛంద సంస్థ, ఓజో ఫౌండేషన్ సభ్యులు స్పష్టం చేశారు.ఆదివారం పాలకీడు మండలంలోని కల్మెట్ తండా గ్రామంలో ఓ దేవాలయం వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓజో ఫౌండేషన్ చైర్మెన్ పిల్లుట్ల రఘు సహకారంతో హుజూర్నగర్ నియోజకవర్గంలో విరివిగా అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ సంస్థ నియోజకవర్గ ఇన్‌చార్జి కుక్కల వెంకన్న తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా మేళ్లచెరువులో సైతం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ సభ్యులు శివారెడ్డి, పాలకీడు మండల ఇంచార్జ్ గంగరాజ్‌యాదవ్, రమేష్ ఎంపీటీసీ బానోత్ విజయ వెంకటి, భూక్యా సుధాకర్, రవి, శంకర్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలివ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయాలని, కనీసవేతనం రూ.26 వేలివ్వాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సీఐటీయూ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాలడుగు భాస్కర్ సారథ్యంలో జరుగుతున్న జనగామ జిల్లా తెలంగాణ సాయుధపోరాటయోధురాలు చాకలి ఐలమ్మ స్వగ్రామం పాలకుర్తి నుండి ఆదివారం ప్రారంభమైంది. పాదయాత్రను సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కరాములు ప్రారంభించారు.ఈ యాత్రలో సూర్యాపేట జిల్లా నుండి వివిధ మండలాల నుండి 100 మంది కార్మికులు పాల్గొని పాదయాత్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ గ్రామ పంచాయతి కార్మికులు మల్టీపర్పస్ విధానంతో పని వత్తిడికి గురై ప్రమాదంలో చనిపోతున్నారన్నారు.జీవో నెంబర్ 51ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.26 వేల వేతనంతో పాటు ఏడాదికి రెండు జతల బట్టలు, చెప్పులు, రక్షణ పరికరాలు ఇవ్వాలనీ, రాజకీయా వేధింపులు అపాలని కోరారు.అర్హత కలిగిన కారోబార్, బిల్ కలెక్టర్లకు కేటగిరి వైజ్‌గా జీతాలు ఇవ్వాలని కోరారు.ఈ పాదయత్ర 17రోజుల పాటు కొనసాగి ఫిబ్రవరి 28కి హైదరాబాద్ చేరుకొని ఇందిరాపార్క్ వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు.సభకు సూర్యాపేట జిల్లా నుండి అన్ని గ్రామాల నుండి గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుండి గ్రామ పంచాయతీ కార్మికయూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, చిమట నాగరాజు, విజయ్,వెంకన్న, రణపంగి వెంకన్న, రవి, వీరస్వామి, నర్సయ్య, అమీర్, ఆదిమల్ల సైదులు, సిద్ధు పాల్గొన్నారు.



జగన్నాథపురంలో అమరవీరుల సంస్మరణ సభ

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా అమరవీ రుల స్థూపాల వద్ద పార్టీ సీనియర్ నాయకులు వెంపటి పెద వెంకులు జెండాను అవిష్కరించారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తదనంతరం జరిగిన జమీందారీ వ్యతిరేక పోరా టంలో అమరులైన అమరవీరులకు పలువురు నాయకులు జోహార్లర్పించారు. అనంతరం జరిగిన సభలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటంలో మునగాల పరుగణాలో 33 మంది అమరులైనారని గుర్తుచేశారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితోనే పరగణలో అనేక గ్రామాలలో పేదలకు భూములు పంచడం జరిగిందన్నారు. పేదల హక్కుల కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం కడదాకా పోరాడిన అమరుల త్యాగాలు మరువలేనివని తెలిపారు.ఎన్నో నిర్బంధాలకు గురై ప్రజల కోసం ప్రాణా లర్పించారని కొనియాడారు. వారి త్యాగాలు పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, గ్రామ కార్యదర్శి వెంపటి బ్రహ్మం, కార్యదర్శులు భూతం వెంకన్న వెంపటి వీరబాబు, మహిళా సంఘ నాయకురాలు షేక్ ఖాజాబీ, భూతం మోహన్ బాబు, కోడి వెంకన్న, వెంపటి బుచ్చయ్య, నీలారపు కొమరయ్య, పాల్గొన్నారు.



కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 187వ రోజుకు చేరింది.దీక్షకు బింగిరమేష్, గంధమల్లవెంకటేశం, చల్లూరి చిన్న పోచయ్య, గొట్టిపాములసిద్ధిరాములు, కలకుట్లకొమురయ్య, కటకం నగేష్, గుర్రంసిద్ధిరములు, కటకంగణేష్, లెల్లపాటినర్సిరెడ్డి ,బత్తిని పోచయ్య, శ్యామలభాస్కర్ మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్,ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్యగౌడ్,ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

హమారా ప్రసాద్‌పై కేసు నమోదు చేయాలి

రాజపేట :మండలకేంద్రంలో భారతరత్న , భారత రాజ్యాంగం నిర్మాత బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మనువాది హమారా ప్రసాద్‌పై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.అతని పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ముందుగా రాజపేటలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల కన్వీనర్ కొమ్ము ప్రకాష్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఇంజ మహేష్, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు మోత్కుపల్లి నవీన్, మొర్రి యాకయ్య బీఎస్పీ నాయకులు వెంకటాపురం అశోక్, జంగ శ్రీకాంత్, చెవిటి ప్రవీణ్,బీఆర్ఎస్ మండల నాయకులు గంధమల్ల సురేష్,ఇంజ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాపురంలో శ్రీ బీరప్ప కురుమ సంఘం నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం హనుమాపురంలోని మదిరే కుర్మగూడెంలో శ్రీ బీరప్ప కురుమ సంఘము భవనం నిర్మాణపనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డి, ఎంపీటీసీ ఏనుగు సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ ఆముదాల రమేష్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, తాజపూర్ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష్‌శ్రీనివాస్ హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాలనర్సింహ, దేవునిరి బాలయ్య, వార్డు సభ్యులు కృష్ణ, పెద్దకుర్మ గాదె రమేశ్, సంఘం అధ్యక్షులు మోటే రాజు, ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, కోశాధికారి కడెం సత్యనారాయణ, కార్యదర్శి జనా మల్లేష్, కమిటీ సభ్యులు జనా భూపాల్, చంద్రయ్య,మోటే చందు, అరిగే శ్రీనివాస్, సోమ పాండు, వెంకటేష్, మిర్యాల పరమేష్, మోటే కృష్ణ,కడెం శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో వైఆర్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 -2003 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పటి మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు.అనంతరం సాంస్కృతికకార్యకలాపాలు నిర్వహించారు. విద్యార్థులంతా 20 ఏండ్ల తర్వాత ఒక్కసారిగా కలవడంతో ఆనందానికి అంతే లేకుండాపోయింది.అనంతరం అప్పటి ఉపాధ్యాయులకు షీల్డ్ బహూకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ, సంధ్య, నిర్మల, ఎస్తేరురాణి, సత్య ఋషి, వెంకటేష్, విద్యార్థులు శ్రీకాంత్, రాజు, నర్సింగరావు, శ్రీను, విజయ, స్వప్న, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



హమాలీ సంఘం భవనం ప్రారంభం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో హమాలీ సంఘం నూతన భవనాన్ని నిర్మించగా పై కప్పు నిర్మాణ దాత ఎంపీటీసీ ఒక లక్ష రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.దీంతో భవన నిర్మాణం పూర్తి కావడం వలన ఆదివారం ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ముఖ్యఅతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్లవేళలా కార్మికులందరికి అండగా ఉంటానన్నారు.హమాలీ కార్మికులు ఎంపీటీసీకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి,హమాలీ సంఘం అధ్యక్షుడు గురల రాములు,ఉపాధ్యక్షుడు ధ్యానబోయిన నర్సిహులు,గ్రామపెద్దలు ధ్యానబోయిన మల్లేష్, వెంకటేష్, గొప్ప చంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాంరెడ్డి,ఎరుకల స్వామిగౌడ్,గుంటి బాలనర్సయ్య, దేవరుపల బాలయ్యవల్లపు వెంకటేష్, పిట్టల శ్రీనివాస్, గాదె మల్లేష్, యాకుబ్, కిషన్,గుండ సత్తయ్య హమాలీ సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలు అమలు చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, గౌరవ సలహాదారులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు.ఆదివారం వలిగొండ మండలం అరూరులో జీఎంపీఎస్ సంఘం నాయకులు గంగదేవి జంగయ్య కుమారుని వివాహ వేడుకకు హాజరై మాట్లాడారు.మునుగోడు నియోజకవర్గంలో 7600 మంది గొల్ల కురుమల అకౌంట్లలో నగదు జమ చేసి మూడు నెలలు దాటినా నగదు డ్రా చేయలేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ మధ్య కాలంలో మునుగోడు నియోజకవర్గ లబ్దిదారులతో ఎమ్మెల్యే సమావేశం జరిపారని గుర్తు చేశారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మార్చి నెలలో రాష్ట్రవ్యాప్తంగా గొర్రెల పంపిణీ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇండ్ల ముందు నిరసన ప్రదర్శనలు చేపడుతామని హెచ్చరించారు.జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ,కార్యదర్శి మద్దెపురం రాజు,ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమౌళి, సహాయ కార్యదర్శులు ఎల్లముల సత్యనారాయణ,కొండె శ్రీశైలం, కమిటీ సభ్యులు ఎల్లాంలకటేశ్, గుండెబోయిన స్వామి, తెల్జూరి మల్లేశ్, జక్కల మత్స్యగిరి, బర్మ గణేష్ పాల్గొన్నారు.

శివస్వాముల మహా పడిపూజ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలోని గణేష్‌నగర్‌లో ఆదివారం శివస్వాముల మహా పడిపూజ బొడ్డు రమేష్ నివాసంలో గురుస్వామి, గణపురం ఇంద్రదాస్ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో నిర్వహించారు. శివ స్వాములను పూలమాలతో ఘనంగా సన్మానించారు.12 మెట్లు ఏర్పాటు చేసి 12 జ్యోతిర్లింగాలను స్మరిస్తూ , దీపారాధన , అభిషేకం, కలశ పూజ నిర్వహించారు.భక్తిగీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో శివస్వాములు యేలుగల కుమారస్వామి, బొడ్డు రమేష్, కొప్పు ఉమేష్, రావులపల్లి సంతోష్‌కుమార్, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో సర్పంచులు

- అభివృద్ధి పనుల కోసం అప్పులు
- ప్రభుత్వాల నుండి విడుదల కానీ నిధులు
- పరువు కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్న సర్పంచులు
- వెంటనే గ్రామాలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

గ్రామానికి ప్రథమ పౌరుడు. ప్రజల్లో పరువు నిలుపుకోవడానికి ఆరాటం. గ్రామాల్లో ప్రగతి పేరుతో అధికారుల విధించే లక్ష్యాలు. పూర్తి కాకపోతే అధికారుల హెచ్చరికలు. పనులు చేయకపోతే ప్రజల్లో పరువు పోతుందని ఆందోళన. ప్రజా ప్రతినిధి పదవిని కాపాడుకోవడానికి తప్పని పోరాటం.ప్రభుత్వాలు నిర్దేశించిన అనేక పథకాలను అమలు చేయడానికి సొంత డబ్బులతో అభివృద్ధి చేస్తున్న తీరు ఒకవైపు. ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు కాక, చేసిన పనులకు డబ్బులు రాక గ్రామాల్లోని సర్పంచులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి చేరుకుంది.గ్రామాల్లో నెలకొన్న సమస్యలు చాలా ఉన్నాయి.పరిష్కరించాలని సంకల్పం ఉన్నా కూడా ప్రభుత్వాల నుండి నిధులు రాకపోవడంతో సర్పంచులు ఇబ్బందులు పడుతూ సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు.ఊరికి ఎలాంటి సమస్య వచ్చినా ముందుండేది సర్పంచ్.ఆర్థిక వనరులను సృష్టిస్తూ.. ఆదాయాలను రాబడుతూ.. గ్రామాన్ని సొంత కుటుంబంగా భావించే ప్రథమ పౌరుడి పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా మారింది.

అప్పులకు రెట్టింపవుతున్న వడ్డీలు...

ప్రభుత్వం నిర్దేశించిన ప్రగతిలక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం నుండి నిధులు వచ్చినా రాకపోయినా సొంత డబ్బుతో పనులు చేయిస్తున్నారు సర్పంచులు.పల్లెప్రకృతివనం నుండి మొదలు పెడితే గ్రామాల్లో సీసీరోడ్ల వరకు పనులు పూర్తయి ఏండ్లు గడుస్తున్నా వాటికి బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల ఒత్తిడితో ఆగమేఘాల మీద డంపింగ్‌యార్డులు, రైతు వేదికలు, సెగ్రిగేషన్ షెడ్లు, శ్మశాన వాటికలు, పల్లెప్రకృతివనాలను పూర్తి చేశారు.కొన్నిచోట్ల మిషన్ భగీరథ, భూగర్భ మురుగుకాల్వలను సైతం సర్పంచులు పూర్తి చేశారు.కానీ బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యం వారిని అప్పుల ఊబిలోకి నెడుతోంది.జనరల్ ఫండ్, ఆర్థికసంఘం నిధులను సైతం స్తంభింపజేశారని, పంచాయతీ ఖాతాల్లో నిధులున్నా వినియోగించుకోలేని దుస్థితి నెలకొందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పులు తెచ్చి సైతం పనులు చేయిస్తే అప్పుల కంటే వడ్డీలు ఎక్కువ అవుతున్నాయని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పుల బాధలు తాళలేక సర్పంచులు ఆత్మహత్యలు సైతం చేసుకునే దుస్థితి తలెత్తుతుంది.

ఏడాదిగా గ్రామపంచాయతీలకు అందని నిధులు

గ్రామ పంచాయతీలకు అందాల్సిన 15 ఫైనాన్స్ నిధులు చేరలేదు.రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన నిధులు 9 నెలలుగా గ్రామపంచాయతీలకు అందలేదు.మహాత్మా గాంధీ ఉపాధి చట్టంలో భాగంగా రావాల్సిన నిధులు 10 నెలలుగా గ్రామపంచాయతీలకు రావడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం హెచ్ఎండీఏ పరిధిలో ఉంది.హెచ్ఎండీఏ నుండి వచ్చే నిధులు కూడా చౌటుప్పల్ మండలంలోని గ్రామాలకు రావడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన గ్రామపంచాయతీ నిర్వహణ ఖర్చులు

గతంతో పోల్చితే ప్రస్తుతం గ్రామ పంచాయతీల నిర్వహణ ఖర్చులు పెరిగాయి.విద్యుత్ లైట్ల రిపేరు నుండి బోరు మోటర్ల రిపేర్ వరకు సర్పంచులు సొంతంగా ఖర్చు పెట్టుకుని బాగు చేయిస్తున్న పరిస్థితి ఉంది. గ్రామ పంచాయతీలకు వచ్చే విద్యుత్ బిల్లులు గుదిబండగా మారుతున్నాయి. డాక్టర్ ఈఎంఐలు చెల్లించడం కూడా కష్టంగా మారింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా పంచాయతీలకు అందించాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను సత్వరం విడుదల చేయాలని కోరుతున్నారు.

నిధులు ఇవ్వడం లేదు

సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు-కొలను శ్రీనివాస్‌రెడ్డి



కేంద్రం నుండి వచ్చే ఉపాధి హామీ చట్టం నిధులు ఇవ్వడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు కూడా అందడం లేదు. దాదాపు 11 నెలల నుండి నిధులు లేక సర్పంచ్లు ఇబ్బందులు పడుతున్నారు. చాలా గ్రామాల్లో సొంతంగా ఖర్చులు పెట్టుకొని అమలు చేయిస్తున్నారు. అదేవిధంగా చౌటుప్పల్ మండలానికి హెచ్ఎండీఏ నిధులు ఇవ్వడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్లను ఇబ్బంది పెట్టేలా ప్రయత్నిస్తుంది.వెంటనే గ్రామాలకు ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఎంబీలు చేసి ఏడాది గడుస్తున్నా బిల్లులు ఇవ్వడం లేదు

కైతాపురం సర్పంచ్, గుడ్డేటి యాదయ్య



గ్రామంలో ప్రకృతివనం, శ్మశానవాటిక, ఆటస్థలం,డ్రయినేజీలను,విద్యుత్ దీపాలను సొంత ఖర్చులతో ఏర్పాటు చేశా.ఆయా పనులకు ఎంబీలు చేయడం కూడా జరిగింది.కానీ ఇప్పటికీ ప్రభుత్వ నుండి బిల్లులు రావడం లేదు.అప్పులు చేసి గ్రామాభివృద్ధి చేస్తున్నాం. అప్పులతో ఇబ్బంది పడుతున్నాం.వెంటనే బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల అంకితభావంతో విద్యనభ్యసించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ పట్టదాలతో అంకితభావంతో విద్యనాభ్యసించాలని పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు.మండలకేంద్రంలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని వీఆర్ జూనియర్ కళాశాలలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ పట్టుదల అంకితభావంతో విద్యపై శ్రద్ధ పెట్టి చదివితే జీవితంలో స్థిరపడవచ్చు న్నారు.దేశానికి, ఊరికి సేవ చేయవచ్చున్నారు.పరీక్షల పట్ల ఉండే ఆందోళన దూరం చేసే విధంగా వారిలో నైపుణ్యం పెంచే విధంగా ఎస్ఎఫ్ఐ పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం ఎంతో అభినందనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టీఆర్‌టీపీఏ జిల్లా జనరల్ సెక్రెటరీ,యూటీఎఫ్ సీనియర్ నాయకులు బొమ్మకంటి బాలరాజు, కందుల నాగరాజు, కంతివిక్రమ్, ఆదె సుర్జిత్, వడ్డెమాను విప్లవ్ పాల్గొన్నారు.

వలిగొండ : శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల



నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు అంటే భయాన్ని విడిచి రానున్న పరీక్షలో మంచి మార్కులు సాధించాలన్నారు.పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు చాలా ఉత్సాహంగా 200 మంది విద్యార్థుల వరకు వలిగొండ పట్టణంలో పాల్గొని విజయవంతంగా ముగిశాయన్నారు. విద్యార్థులలో ఉన్న భయాన్ని బయటకు తోలేందుకు ఇలాంటి టాలెంట్‌టెస్ట్‌లు ఉపయోగపడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండలఉపాధ్యక్షులు వేముల జ్యోతిబాస్, సహాయకార్యదర్శి పోలేపాకవిష్ణు, గర్ల్స్ కన్వీనర్ నేహా, సందెల దుర్గాప్రసాద్, నాయకులు వేములకొండ వంశీ, భాస్కర్, బత్తిని మణికంఠ,రంజిత్, రాకేష్,ఫర్దిన్, ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షకు ముందుగా ప్రతి ఏటా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్‌టెస్ట్‌ను మండలకేంద్రంలోని కిడ్స్‌కింగ్‌డమ్ హైస్కూల్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పవన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందెల రాజేష్ ఆధ్వర్యంల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు భగత్, శివ,నర్సింహ, ఉపాధ్యాయులు శేఖర్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : విద్యార్థులంతా ఈ పోటీ ప్రపంచంలో ఒత్తిడి లేకుండా ఇష్టపడి పరీక్షలు రాసి వారి యొక్క లక్ష్యాలను సాధించాలని భువనగిరి పట్టణ ఎస్సై కృష్ణయ్య అన్నారు.భువనగిరి పట్టణంలో ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను స్థానిక మదర్‌థెరిస్సా హైస్కూల్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, జిల్లా కార్యదర్శి సంగు వనిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనంరాజు, మదర్‌థెరిస్సా స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఈర్ల రాహుల్ చింతల శివ, ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు ఎండి నేహాల్, ఎండి రెహాన్, నేలిగొండ సాయి, తుక్కాపూర్ గణేష్, బీరకాయల ప్రణయ్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని ఆదర్శ పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులకు భయపడకుండా రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు.కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు చాలా ఉత్సహంగా పాల్గొని విజయవంతం చేశారన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయుడు దశరథ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డకు అండగా బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరురూరల్

పేదింటి ఆడపడుచులకు అండగా రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అండగా నిలబడుతున్నాడని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మల్లేష్ అన్నారు.ఆదివారం మండలంలోని మాటూరు గ్రామంలో పేదింటి కుటుంబానికి చెందిన బైరపాక మౌనిక వివాహానికి ఒక క్వింటా బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి,నాయకులు బీరయ్య, గణేష్,శ్రీనివాస్, రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాజీమార్గమే రాజమార్గమని ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సూరసుమలత అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో కోర్టు ఆవరణలో కక్షిదారులను ఉద్దేశించిన మాట్లాడారు.క్షణికావేశంలో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్న వారికి న్యాయం చేసేందుకు న్యాయస్థానాలు కల్పించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.దేశంలో అన్ని కోర్టులలో పెరుగుతున్న కేసులను తగ్గించేందుకు లోకదాలత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు.పరిష్కరించదగిన కేసులను, ఇరు వర్గాల సమ్మతి మేరకు కేసును తొలగించడం జరుగుతుందని చెప్పారు. పైకోర్టులో అప్పిలుకు అవకాశముండదన్నారు.కక్షిదారులు ఏండ్లకేళ్ల కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలయాపనతో పాటు, ఆర్థికంగా వారికి నష్టం జరగదని వివరించారు.కోపతాపాలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ కక్షబూనే బదులు రాజీపడి సంతోషంగా ఒకరినొకరు పలకరించుకునే అవకాశం కలిగించడమే లోక్ అదాలత్ ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధగని శ్రీహరి, న్యాయవాదులు సీస శ్రీనివాస్, వంగరి శివకుమార్, కేవీప్రసాద్, హరికృష్ణ, రావుల రవీందర్‌రెడ్డి, సాయికృష్ణ, సంతోష, రవికుమార్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని వినతి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్లో భాగంగా ప్రకటించిన సీనియార్టీ లిస్టులలో లోపాలు ఉన్నాయని వాటిని సవరిం చాలని, ఉపాధ్యాయుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మిరియాల దామోదర్, ముక్కెర్ల యాదయ్యలు మాట్లా డారు.పదోన్నతులు, బదిలీలలో అవకతవకలు లేకుండా సీనియార్టీ లిస్టులను తయారు చేయాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యదర్శి దొడ్డిస్వామి, సీనియర్ నాయకులు ఎం.దామోదర్,వి.రమేశ్, సైదయ్య ఉన్నారు.

బాల్యజీవితపు ఆనందాలు, బావిజీవితానికి ఆనందమార్గాలు



నవతెలంగాణ-రామన్నపేట

విద్యార్థి దశలోని బాల్య జీవితపు ఆనందాలు, తోటి విద్యార్థులతో ఆడిన ఆటలు, పాటలు, నాటి ఉపాధ్యాయుల బోధన అంశాలు సంతృప్తికరమైన, బాధ్యతాయుతమైన బావిజీవితానికి ఆనందపు మార్గాలు వేస్తాయని ప్రముఖ సహితివేత, కవి డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు.ఆదివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1990- 1991 సంవత్సరపు ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని తమ అనుభూతులను పంచుకొని, యోగక్షేమాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు తవుటం భిక్షపతి, అచ్చితరెడ్డి, యాదగిరి, జనార్ధన్‌రెడ్డిలను శాలువా కప్పి, పూలమాలలేసి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆత్మీయంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పూర్వవిద్యార్థులు ఘనతల భాస్కర్‌రెడ్డి, పి.మల్లేష్‌గౌడ్, కె.మంజుల, ఎం.అరుణ, ఎం.శ్రీనివాసరావు, జే.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-అడ్డగుడూర్

అడ్డగూడూరు గ్రామం,మండలానికి చెందిన దాసరి సతీష్ తండ్రి వెంకటయ్య గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అడ్డగూడూరు గ్రామం, మండలానికి చెందిన దాసరి సతీష్ తండ్రి వెంకటయ్య, వయస్సు 30 పదేండ్ల కింద దేవరుప్పల గ్రామం, మండలానికి చెందిన ఉమతో వివాహమైంది.వీరికి పాప, బాబు ఉన్నారు.వీరి మధ్య మూడేండ్లుగా గొడవలు జరుగుతున్నాయి.దీంతో ఉమ తల్లిదండ్రుల వద్దే ఉంటుంది.కుటుంబ కలహాలతో దాసరి సతీష్ మనస్థాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది ఆదివారం ఉదయం తెల్లవారు జామున చౌళ్లరామారం గ్రామ శివారులో గడ్డిమందు తాగి అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ విషయంపై అతని తండ్రి అయిన దాసరి వెంకటయ్య ఫిర్యాదు మేరకు అడ్డగూడూరు ఎస్సై ఉదయ్‌కిరణ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రమనేశ్వరంలో శివరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో రమనేశ్వర క్షేత్రంలో సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి మహాశివరాత్రి సందర్భంగా శివలింగ ప్రతిష్ఠాపనకు శ్రీకారం చుట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఆదివారం రోజున 36 విశేష ద్రవ్యాల సమర్పణ, యంత్ర ప్రతిష్ఠవిగ్రహ ప్రతిష్ఠలు, ఆరోగ్య ప్రాప్తి దీర్ఘాయు ప్రాప్తి నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పలువులు భక్తులు హాజరయ్యారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గుర్రంభిక్షపతికి మంజూరైన 56 వేల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం నార్కట్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి రమేష్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

